# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.14.08.2025.

## ముఖ్యమంత్రి గారి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్., గారు.

మహిళలకు ఉచిత బస్సు (స్త్రీ శక్తి) పధకంను ది.**15.08.2025** తేదీన ఎన్.టి.ఆర్.జిల్లా పండిట్ నెహ్రూ బస్ స్టాండ్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చేతులు మీదుగా లాంఛనంగా ప్రారంభిస్తున్న నేపథ్యంలో ఈ రోజు ది.**14.08.2025** న ఎన్.టి.ఆర్. జిల్లా నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారు, ఇతర శాఖల అధికారులతో కలిసి కృష్ణ లంక పోలీసు స్టేషన్ పరిదిలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ మరియు పరిసర ప్రాంతాలను పరిశీలించి ఏర్పాటు చేయు బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు మరియు సిబ్బందికి తగు సూచనలు మరియు సలహాలను అందించడం జరిగింది.

అనంతరం భద్రతా పరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని ఉన్నత అధికారులుకు ఆదేశాలు జారి చేసారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అప్రమత్తంగా పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు మరియు ఇతర ప్రయాణికులకు వారి ప్రయాణంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఇతర మార్గాలను నిర్దేశించే విధంగా, వాహనాల రద్దీ ఏర్పడకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సలహాలను అందించడం జరిగింది.

ఈ సందర్భంగా  నగర పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ... ఈనెల 15వ తేదీన పండిట్ నెహ్రూ బస్ స్టాండ్ నందు రాష్ట్ర ముఖ్యమంత్రి గారి చేతులుమీదుగా స్త్రీ శక్తి పధకం క్రింద మహిళలకు ఉచిత బస్సులను ప్రారంభిస్తారు. ఈ నేపధ్యంలో ఈ కార్యక్రమంలో మంత్రులు, వి.ఐ.పి.లు, ఇతర అధికారులు పాల్గొంటారు. పి.ఎన్.బి.ఎస్.పరిసర ప్రాంతాలలో మరియు వి.వి.ఐ.పి. ప్రయాణించు మార్గాలలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని చేయు కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని, పార్కింగ్ ప్రదేశాలు, పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేయడం జరిగింధని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు, డి.సి.పి.లు శ్రీమతి కె.జి.వి.సరిత ఐ. పి. ఎస్. గారు,  శ్రీ ఎస్.వి.డి.ప్రసాద్ గారు, ఏ.డి.సి.పి. శ్రీ ఏ.వి.ఎల్.ప్రసన్న కుమార్ గారు, సౌత్ ఎ.సి.పి. శ్రీ పావన్ కుమార్ గారు, ఇతర ఏ.సి.పి.లు, ఇతర శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

★★★